## సంగారెడ్డిలో బిజెపి సభ్యత్వ నమోదు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ అసెంబ్లి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోది నేతృత్వంలో దేశం అభివృద్ది బాట పట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సభ్య త్వాలు లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందుకు ప్రతి కార్యకర్త తన వంతుగా పార్టీకి సేవలు అందించాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, అదిలి రవీందర్, పోచారం రాములు, ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దోమల విజయకుమార్, ద్వారకా రవవి, పుల్లంగారి సురేందర్, శ్రీనివాస్, సుధాకర్, ప్రవీణ్ యాదవ్, ఎల్లన్న, నరేన్, రవి శంకర్, సదానందచారి, భాస్కర్, నల్ల నరసింహారెడ్డి, నర్సా రెడ్డి,ఎం విశ్వవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, సుదీర్ బండారి, శ్రీనివాస్‌గుప్తా, సోమ అనీల్, నరేష్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మీనాగౌడ్, అరుణ కౌలాస్, తేజస్విని, లక్ష్మి, జిల్లా పదాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.




## బిందేశ్వరి ప్రసాద్ మండల్‌కు ఘన నివాళులు

**చిన్నకోడూర, ఆగస్టు 25, ప్రభాతవార్త :** బీహార్ మాజీ సిఎం, జాతీయ బిసి కమిషన్ చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్ మండల్ 106వ జయంతి వేడుకలను ఆదివారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు బంక చిరంజీవి మాట్లాడుతూ బల హీన వర్గాల కోసం బిపి మండల్ చేసిన సేవలు మరవ లేనివన్నారు. కార్యక్రమంలో బిసిసెల్ జిల్లా కార్యదర్శి జంగిటి బాలరాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు మేకల ఎల్ల య్య, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు అజ్జుయాదవ్, మేకల పోచమల్లు, కోనేటి కర్ణకర్, సాగర్, ఎం.డి. బాబుమియా, మల్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



మొయినుద్దిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

## దేశం గర్వించదగ్గ వ్యక్తి ముఖ్దూమ్ మొయినుద్దిన్

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్

**హుస్నాబాద్,ఆగస్టు25,ప్రభాతవార్త** స్వతంత్ర్య ఉద్యమ కారుడు, తెలంగాణ రైతాంగ పోరాట వీరుడు,కార్మికనేత, విప్లవ కవిగా పేరొంది దేశం గర్వించే దగ్గ వ్యక్తిగా ఎదిగిన మహానుభావుడు ముఖ్దూమ్ మొయి నుద్దిన్ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ అన్నారు. ఆదివారం రోజున ఆయన 56వ వర్ధంతి వేడుకలు పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో సిపిఐ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మేయినుద్దిన్ చిన్నతనం నుండే అభ్యుదయ భావాలు కలిగి దేశ,ప్రపంచంపై అవగాహన కలిగిన వ్యక్తి అని గుర్తు చేశారు.తెలంగాణ రైతాంగ పోరాటానికి పిలుపునిచ్చిన బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయ ణరెడ్డితో పాటు మొయినుద్దిన్ ఒకరన్నారు.1956 నుండి 69 వరకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల గొంతు వినిపించా రన్నారు. అనంతరం జిల్లా పార్టీ కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ దేశం అంతా ప్రజాదారణ పొందిన నాయకులలో మొయినొద్దిన్ ఒక్కరు అని గుర్తు చేశారు.నేటి యువత ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్,సత్యనారాయణ,ఎడల వనేష్,శంకర్,లక్ష్మన్,కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, జేరిపోతుల జనార్ధన్, సంజీవరెడ్డి,మల్లారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుకూరల్లో పోషక విలువలు అధికం

### -డిడిఎస్ ఆకుకూరల ఉత్సవంలో డాక్టర్ సతోమి ఏసుదాస్



ఉత్సవంలో తయారు చేసిన ఆకుకూరలు


**జహీరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ఆకుకూరల్లో పోషక విలువలు అధికంగా ఉంటాయని న్యూట్రీయస్ లిస్ట్ డాక్టర్ సులోమి ఏసుదాసు అన్నారు. ఆధివారం డిడిఎస్, కెవికె ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రంలో ఆకు కూరల ఉత్సహం నిర్వహిం చారు. ఉత్సవ కార్యక్రమా నికి సలోమి దేఏసుదాస్ మా ట్లాడుతూ డిడిఎస్ రైతులు తమ వ్యవ సాయ పొలాల్లో 15 రకాల పంటలు 25కి పైగా ఆకుకూరల గురించి వివరించారు. ఆకుకూరలతో రోగాలు అదుపులో ఉంటా యన్నారు. 20 రకాల ఆకుకూరలతో చేసిన వంటల భోజన కార్య క్రమం ఆకట్టుకుంది. గ్రామీణ దళిత మహిళల తెలవి, జ్ఞానం ముందుక తీసుకురావాలనే ఉద్దేశంతో డిడిఎస్ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో సీనియర్ జీవవైవిద్య రైతు లక్ష్మమ్మ మాట్లా డుతూ ఆకుకూరలపై అవగాహన తగ్గిపోయి వాటిని కలుపు మొక్కలు అనుకుని చేనులలో మందులు పిచికారి చేస్తుండ టంతో ఆకుకూరలు అంతరించిపోతు న్నాయని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిడిఎస్, కెవికె సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకంగా సమావేశం

**చౌటకూర్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూ రులో ఆదివారం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తూ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోటార సమితి నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ చెరుకు రాంచెందర్ హాజరై ప్రసంగించారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగానికి పూర్తిగా విరుద్దంగా, ఆర్టికల్ 341కు విరుద్దంగా ఉందని ఖండించారు. సుప్రీం కోర్టు రాజకీయ లబ్దికొరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోది, మాజీ ఉప రాష్ట్రపడి వెంకయ్యానా యుడు, ఎంపి సిఎం చంద్రబాబునాయుడుల మెప్పు కొరకే ఇచ్చినదని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా నాయకురాలు సుజాత, అనిత, నాయకులు అనంతయ్య, కరుణాకర్, మల్లేశం, పుండరీకం, మొగులయ్య, బిక్షపతి, తలారి దేవరాజు, మన్నెపూర్ణ రాజు, బి దేవయ్య, బి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టుకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

**పుల్కల్, ఆగస్టు 25, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టుకు వదర ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. ఆదివారం వరకు 1.143 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. వర్షాకాలం ప్రారంభమైన మూడు నెలల్లో 2 టీఎంసిల వరద నీరే వచ్చింది. జూన్, జులై, ఆగస్టు మాసాల్లో ప్రాజెక్టుకు ఎగవన ఉన్న మునిపల్లి, ఝరాసంగం, రాయికోడ్, న్యాల్‌కల్, వట్‌పల్లి, మనూర్, నాగల్‌గిద్ద, నారాయణఖేడ్ మండలాల్లో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి 2 టీఎంసల రద నీరు వచ్చి చేరడం గమనార్హం. ప్రాజెక్టులో గరిష్ట నీటి మట్టం లేకపోవడంతో ఖరీఫ్ సీజన్ సాగుకు సింగూరు జలాలు విడుదల చేయలేదని నీటి పారుదల శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదకను పంపారు. ఈ సంవత్సరం ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకుంటేనే వచ్చే యాసంగి సీజన్‌కు జలాలు అందిస్తామన్న భరోసాను వ్యక్తం చేశారు. ఇక నుంచి భారీ వర్షాలు కురికపోయిన తాగు నీటికి ధోకా లేదని, ప్రస్తుతం ఉన్న నీటిని వచ్చే 2 ఏండ్ల వరకు తాగునీటికై సరఫరా చేయవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. సంగారెడ్డి జిల్లాలో కురిసిన వర్షాలతోనే ప్రాజెక్టులోకి ఈ మాత్రం నీరు చేరిందని ప్రాజెక్టు జేఈ మహిపాల్‌రెడ్డి తెలిపారు. సింగూరు ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 523.600 మీటర్లు. 29.917 టీఎంసిలకు15.418 టీఎంసిల నీటి నిల్వలు ఉన్నట్లు ప్రాజెక్టు రికార్డులు దృవీకరిస్తున్నాయి.



సింగూరు ప్రాజెక్టు దృశ్యం

## ముదిరాజ్‌లు ఐక్యంగా ముందుకు సాగాలి

### ముదిరాజ్‌ల రిజర్వేషన్‌లకు సహకరిస్తాం
### మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు



కొరివి కృష్ణస్వామి విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కృష్ణస్వామి స్ఫూర్తితో ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని..ముదిరాజ్‌ల రిజర్వేషన్‌లకు సహకరిస్తామని మా జీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ముస్తా బాద్ రోడ్డులో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ముదిరాజ్ ప్రతినిధులతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ముదిరాజ్‌లను స్థానిక సంస్థల్లో రాజకీయంగా పదవులతో గౌరవించామన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షల మంది మత్స్యకారులకు నూతన సభ్యత్వాలు ఇచ్చామని గుర్తు చేశారు. హైదారాబాద్ తొలి మేయర్‌గా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ నగరానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. కొరివి కృష్ణస్వామి అడుగుజాడల్లో ముదిరా జ్‌లు ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సిద్దిపేటలో ముదిరాజ్ ఆత్మగౌరవ భవాన్ని సిద్దిపేటలో నిర్మించుకున్నామన్నారు. ముస్తాబాద్ చౌరస్తాను కృష్ణస్వామి జంక్షన్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పిట్ల నాగేష్ ముదిరాజ్, జంగటి శ్రీనివాస్ ముదిరాజ్, సీసాల శ్రీనివాస్, బర్ల మల్లికార్జున్, రామకృష్ణ, బోనాల శ్రీనివాస్, పడిగె ప్రశాంత్, కీసర పాపయ్య, మేడికాయల వెంకటేషం,సుతారి రాజు, బైరి యాదగిరి, మిద్దె రవి,తోట్ల పర్శరాములు, టైగర్ సతీష్, తోడేటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యేదే

### బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్శరాములు

**హుస్నాబాద్‌రూరల్,ఆగస్టు25,ప్రభాతవార్త** హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాంతంలో 1టిఎంసి సామర్థ్యంతో నిర్మించాల్సిన గౌరవెల్లి ప్రాజెక్టు సామర్థ్యాన్ని 8శాతం పెంచి 8.23 టిఎమ్‌సిల సామర్థ్యంతో 95శాతం పనులు పూర్తి చేసిన ఘనత మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్‌కుమార్‌కే దక్కుతుందని బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శరాములు గుర్తు చేశారు.ఆదివారం రోజున పట్టణ కేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు శంకుస్థాపన చేసిన 1.23 టిఎంసిల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు 7 సంవత్సరాల కాలం తీసుకున్నది వాస్తవం కాదా అని గుర్తు చేశారు.వారి లేక్కలో అంత పెద్ద ప్రాజెక్టు పూర్తికి ఎంత సమయం పట్టాలో ఒక్క సారి ఆలోచన చేయాలన్నారు.నియోజకవార్గన్ని సతీష్‌బాబు ఏంచేశారు అడిగే నాయకులకు గౌరవెల్లి పనులు పూర్తయి ట్రయల్‌రన్ చేసిన విషయం గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు.ప్రాజెక్టు పూర్తయితే ఎవరికి రాజకీయ భవిష్యత్తు ఉండదని కాంగ్రెస్ నాయకులే ఎన్‌జిటిలో కేసులు వేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.రిజర్వేషన్ అడ్డుకున్న పాపం కాంగ్రెస్ నాయకులకే దక్కుతుందన్నారు,మంత్రి పొన ్నం ప్రభాకర్ సైతం ఎన్నికల సమయంలో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి ప్రాజెక్టు పూర్తికి నిధులు తీసుకురాకుండా డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్‌కు నిధులు తీసుకురావడం హాస్యస్పదంగా ఉందన్నారు.ఈ ప్రాంతానికి మంత్రి ఏదైనా చేయాలనుకుంటే అది ముందు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ఆరోపనలను తప్పుపట్టారు. జరిగిన 9వేల అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి స్థాయిలో ఉన్న నేపథ్యంలో అంతకు మించి నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని సూచన చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి నాయకులు బొజ్జ హరీష్,తిరుపతి,సంపత్,వికాస్‌తో పాటు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న బిఆర్‌ఎస్‌వి నాయకులు

## నామినేట్ పోస్టులకు మోక్షం లభించేనా?

### ఆశావాహులు ఎదురు చూపులు

**పాపన్నపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలల గడుస్తున్నా నామినేట్ పోస్టుల భర్తీ వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఆ పదవులను ఆశిస్తున్న ఆశా వాహుల ఆశలు ఆడియాశలు అవుతున్నాయి. చాలా సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరంగా ఉండటంతో పార్టీ పటిష్టతకు పని చేసిన నాయకులకు ఎలాంటి పదవులు లేక అధికారం కోసం తమ వంతు శ్రమించి కాంగ్రెస్‌ను అధికారంలోకి వచ్చేలా చేశారు. నేడు రేప నామినేటెడ్ పదవులు తమను వరిస్తాయి అన్న ఆశలో ఉన్న నాయకులకు ఎదురుచూపులే దిక్కవుతున్నాయి. ఇటీవల ప్రఖ్యాతి గాంచిన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ కమిటి పదవీ కాలం ముగియడంతో చైర్మన్ పదవితో పాటు ధర్మకర్తల పదవుల కొరకు పార్టీ నాయకులు ఆశతో ఎదురు చూస్తున్నారు. మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి సైతం గత 6 నెలల నుంచి ఖాళీగా ఉంది. మార్కెట్ కమిటి చైర్మన్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్ష పదవి కూడా ఖాళీగా ఉంది. జిల్లా రైతు సమన్వయ సమితి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,జిల్లా ఆత్మ కమిటి చైర్మన్ పదవులు సైతం ఖాళీగా ఉన్నాయి. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పదవుల కొరకు ఆశలు పెంచుకుని ఉన్నారు. గత దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలను కాదని ఇటీవల పార్టీలో చేరిన వారికి పదవులు అప్పగిస్తే బిఆర్‌ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. నామినేటెడ్ పదవులు అర్హులైన వారికి కాంగ్రెష్ పార్టీ అప్పగిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు పొందిన నాయకులు తమ మార్క్ చూపించే అవకాశాలు మెండుగా ఉంటాయని విశ్వేషకులు సూచిస్తు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నామినేటెడ్ పదవుల కేటాయింపులో ఏ మేరకు చొరవ తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

## కుల జనగణనలో ప్రభుత్వాల తీరు విచారకరం

### సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కుల జనగణన చేపట్టడానికి ప్రభుత్వాలు సుముకత చూపకపోవడం విచారకరమని, ఇక తమ లెక్కలు తామే తేలుస్తామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర స్పష్టం చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేటలో ఆదివారం నాడు సగరకుల జనగణన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శేఖర్ సగర మాట్లాడుతూ 32 అంశాలతో కూడిన సమగ్ర సమాచారంతో సగరకుల జనగణనను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. సమగ్ర కుల గణన చేపట్టాలని బీసీ సంఘాలుగా అనేక సంవత్సరాలుగా తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు ముందుకు రావడంలేదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలలలో జనగణన చేసడతామని, 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా మాట నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వాలు, పాలకులపై తమకు నమ్మకం పోయిందని, ఇక తమ కులం యొక్క జనాభా లెక్కలు సమగ్ర సమాచారంతో తామే సేకరించి ప్రభుత్వం ముందు పెట్టబోతున్నామని ఆయన ప్రకటించారు. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుల జనగణన పూర్తి చేసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వము ముందు నివేదిస్తామని తెలిపారు. జనగణనతో పాటు తమ కుల బాంధవులకు సభ్యత్వం ద్వారా రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగర కులస్తులు ఈ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేసి సగరుల చైతన్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. అన్ని జిల్లాలలో వెంటనే సమగ్ర కుల జనగణన జిల్లా నాయకత్వాలు ప్రారంభించాలని సూచించారు. అక్కన్నపేట గ్రామ సగర సంఘం అధ్యక్షులు వగ్గు కృష్ణ సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యాక్షులు వేముల వెంకటయ్య సగర, సంయుక్త కార్యదర్శి మర్కు దత్తాత్రేయ సగర, రాష్ట్ర యువజన సంఘం కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, జిల్లా అధ్యక్షులు సందిల సాయిలు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర, జిల్లా కోశాధికారి ద్యాప బాల్‌కిషన్ సగర, రాష్ట్ర యువజన సంఘం నాయకులు వగ్గు శ్రీకాంత్ సగర, రామారపు పోచయ్య సగర, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ (చింటు) సగర, కోశాధికారి ఉప్పరి సాయిలు సగర, గ్రామ సంఘం నాయకులు ఫణికర్ సగర, రమేష్ సగర, ఎల్లం సగర, స్వామి సగర, శ్రీనివాస్ సగరతో పాటు సగర మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

## రుణమాఫీపై అసత్యపు ఆరోపణలుచేస్తే ఉరుకోం

### కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



విలేకరులతో మాట్లాడుతు నాయకులు

**కొమురవెల్లి(చేర్యాల), ఆగస్టు 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాట ప్రకా రం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తే రైతులు, ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక బిఆర్‌ఎస్, సిపిఎం నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలని లేదంటే చూస్తూ ఉరు కోమని చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ మంచాల చిరంజీవులు, కౌన్సిలర్ల చెవిటి లింగం, ముస్త్యాల యాదగిరి,అడేపు నరేందర్‌లు హెచ్చరించారు. ఆదివారం వారు చేర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాంకేతిక కారణాల వలన కొంత మంది రైతులకు రుణమాఫీ కాకపోతే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్‌ఎస్ అధికారంలో ఉన్న 10 యేండ్ల కాలంలో ఒక్కసారైన రైతులకు రుణమాఫీ చేశారని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే, జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు రుణమాఫీ కావడంతో సంబరాలు చేసుకుంటుంటే ఓర్వలేకపోతున్నారని తెలిపారు.రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందే అవసరం లేదని వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వందకు వంద శాతం అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుం దన్నారు. చేర్యాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ప్రతాప్‌రెడ్డిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు పూర్మ అగంరెడ్డి, అడేపు చంద్రయ్య, ముస్త్యాల కిష్టయ్య, పిసిఎస్ వైస్ చైర్మన్ వెలుగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ,తడక లింగం, దాసరి శ్రీకాంత్, కాశెట్టి ఉపేందర్, గూడ రాజిరెడ్డి, ఎం.డి.జౌర్, రంగు శంకర్, రఘువీర్, రాంగౌడ్, శ్రీనివాస్, సత్యంగౌడ్, ఖాత శ్రీనివాస్, వెంకటేష్, నాగరాజు, సంతోష్, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల్లో భక్తుల సందడి



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**పాపన్నపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:** జగత్ జననీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు, ఒడ బియ్యం సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థివ శర్మ, మురళీధర్, రాజశేఖర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది రవివీర్‌కుమార్, సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నర్సింలు, వరుణాచారి, భత్తిని రాజు, యాదగిరి, శ్రీకాంత్‌లు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## లలిత పోచమ్మ ఆలయంలో కార్పోరేటర్ పూజలు

**రామచంద్రాపురం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం భరతీ నగర్ డివిజన్ ఎంఐజి కాలనీలోని శ్రీశ్రీశ్రీ లలిత పోచమ్మ దేవాలయంలో మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్వహించే బోనాలను కులమతాలకు అతీతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**కంగ్టి, నిజాంపేట(ఖేడ్), ఆగస్టు 25 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన కంగ్టి మండల పరిధిలోని భీంరా గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కంగ్టి మండల పరిధి లోని భీంరా గ్రామానికి చెందిన నడము దొడ్డి సునిల్, అదే విధంగా మధ్నూర్ మండల పరిధిలోని నరేందల్ గ్రామానికి చెందిన శ్రీనివా స్‌గా ఉన్నారు. శ్రీనివాస్ బావ మరిది వీరిద్దరు తొట్టల కార్యక్రమం లో భాగంగా బందువుల దగ్గర ప్రతికలు ఇచ్చి తిరుగు ప్రయాణ మయ్యారు. నిజాంపేట దగ్గర రాంగ్ రూటల్‌లో వస్తున్నా వాహనాన్ని తప్పించబోయి వీరి ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలై శ్రీనివాస్ అక్కడిక్కడే మృతి చెందాడు. సునిల్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడని స్థానికులు తెలిపారు. ఇద్దరు ఒకే సారి మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. వారి వారి కుటుంబంలో ఇద్దరు చనిపోవడంతో కుటుంబీకు లు దుఖసాగరంలో మునిగిపోయారు.

## చెట్ల కొమ్మలను తొలగించండి..చెట్లను కాదు

### అధికారులపై ఎమ్మెల్యే హరీష్‌రావు ఆగ్రహం

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మెదక్ రోడ్డులో అకారణంగా చెట్లు కొడుతుండగా ఆదివారం అటు వైపుగా వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు వాహనంలోంచి దిగి చెట్లను నరికి వేస్తున్నారని విద్యుత్‌శాఖ అధికారులను ప్రశ్నించారు. విద్యుత్ తీగలకు చెట్లు అడ్డంగా ఉన్నాయనే కారణంతో పూర్తిగా చెట్లను నరికి వేయడం ఎందుకని నిలదీశారు. విద్యుత్ వైర్లకు అడ్డువచ్చే చెట్ల కొమ్మలను మాత్రమే తీసివేయాలి తప్ప



చెట్లను పూర్తిగా తొలిగించి పర్యావరణానికి ఎందుకు నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. 20 యేండ్లుగా సిద్దిపేటలో మొక్కలు నాటి చెట్లుగా ఎదిగే వరకు కంటికి రెప్పలా కాపాడుకుంటు వస్తే విద్యుత్ వైర్లకు అడ్డం వస్తున్నాయని కుంటి సాకుతో తొలిగిస్తారా అని అగ్రహం వ్యక్తం చేశారు. చెట్లను తొలిగించడం పెద్ద పని కాదని వాటిని పెంచడానికి ప్రజలకు 20 యేండ్లు పట్టిం దన్నారు. పర్యావరణానికి ఉపయోగపడే చెట్లను తొలి గించడం సరికాదని తొలగించాలని ఆదేశించిన అధికా రులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు,కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, పట్టణ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, పాల సాయిరాం తదితరులు ఉన్నారు.

**బాధిత కుటుంబీకులకు పరామర్శ**

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు కౌన్సిలర్ సద్ది నాగరాజురెడ్డి నానమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడంతో ఆదివారం బాధిత కుటుంబీకులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పరామర్శించి ఓదార్చారు.



పతకాలు అందజేస్తున్న ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## క్రియేటివిటీతో పెయింటింగ్స్ వేయడం గొప్పకళ

### -చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**అత్తాపూర్ ఆగస్టు 25, ప్రభాతవార్త :** క్రియేటివిటీతో పెయింటింగ్స్ వేయడం ఎంతో గొప్పకళ అని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హైదరగూడ సంస్కృతి రూరల్ ఆర్ట్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై ఫ్రాగ్రాన్స్ ఆఫ్ ఆర్ట్ బడ్స్ ఇంటర్నేషనల్ చైల్డ్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం పలువురు గీసిన చిత్రలను తిలకించి అభినందించారు. అదేవిధంగా ఇతర రాష్ట్రలు, దేశాల నుండి వచ్చిన చిత్రలేఖలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పలువురికి పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ...చిత్రలేఖనంతో చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభ బయటకు తీసుకురావచ్చని ప్రతి ఒక్క విద్యార్థికి చిన్నప్పటి నుండే ఆర్ట్‌పై శిక్షణ ఇప్పించాలన్నారు. చిన్నారులకు సంస్కృతి రూరల్ ఆర్ట్ సెంటర్ వారు ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. స్కూల్ రోజుల్లో నేనూ చిత్రలేఖనలో శిక్షణ పొందానని అనాటి గురువుని మళ్లీ ఈరోజు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ బిఎ రెడ్డి, సెక్రటరీ పద్మరెడ్డి, బిజెపి నేతలు మల్లారెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ స్థలంలో భవన నిర్మాణ వేస్టేజ్ డంపింగ్



టిప్పర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**కొంపల్లి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** శనివారం అర్ధరాత్రి మిథుల నగర్ సమీపంలోని ఖాళీ స్థలంలో టిప్పర్లతో భవన నిర్మాణ వేస్టేజ్, పెద్ద పెద్ద రాళ్ళను డంప్ చేస్తూ కాలుష్యం సృష్టిస్తున్న అలాగే అతి ప్రమాదకరంగా టిప్పర్లను నడుపుతూ చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బంది కలగచేస్తుండగా బాచుపల్లి పోలీసులు 3 టిప్పర్లను పట్టుకుని మున్సిపల్ అధికారికి జరిమాన విధించుటకై పంపడమైనది. శుక్రవారం కూడా 5 టిప్పర్లు పట్టుకుని 50వేల జరిమానా విధించడం తెలిసిన విషయమే.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఉట్టి కొడుతున్న చిన్నారి విద్యార్థులు

**సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మీర్‌పేట్‌లోని నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగాజరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ బాబ్జీ ఆధ్వర్యంలో కనుల పండువగా జరిగిన ఈ వేడుకలకు చిన్నారి బాలబాలికలు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలతో హాజరై సందడి చేశారు. ఈసందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం కోలాహలంగా జరిగింది. పలువురు చిన్నారులు ఉట్టి కొట్టడానికి ఉత్సాహం చూపారు. శ్రీకృష్ణ జనా ష్టమి సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పండుగలపై విద్యార్థులకు అవగాహన కోసం కార్యక్రమాలు నిర వ్హిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఎఓ, ఎడి, విపిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సకాలంలో రేషన్ బియ్యం సరఫరా చేయాలి

### రేషన్ డీలర్ల సంఘం



పౌరసరఫరాల డిఎంను సన్మానిస్తున్న రేషన్ డీలర్ల సంఘం నాయకులు

**సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** రేషన్ షాపులకు ప్రతి నెలలో నిర్ణీత తేదీల్లో బియ్యం సరఫరా అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణను రంగారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సంఘం కోరింది. జిల్లా డిఎంగా కొత్తగా బాధ్యతలు చేపట్టి గోపికృష్ణను జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు భానుచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు, బాలాపూర్ మండల అధ్యక్షుడు టేకుల శశిధర్‌రెడ్డి తదితరులు కలిసి సన్మానించారు. అదే విధంగా ఇటీవల నూతనంగా వచ్చిన ఎఎస్ఓ గంపా శ్రీనివాస్ గుప్తను కూడా కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన సమయానికి బియ్యం సరఫరా అయితే పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ రేషన్ డీలర్ల సంఘానికి చెందిన ఇరువెంటి సురేష్‌గుప్త, భాస్కర్‌రెడ్డి, భానుప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివనారాయణపురంలో పైప్‌లైన్ పనులు ప్రారంభం

**సరూర్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 22వ డివిజన్ శివనారాయణపురం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మంచి నీటి పైప్‌లైన్ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ లిక్కి మమతా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాలనీవాసులతో కలిసి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లిక్కి కృష్ణారెడ్డి, గట్టు బాలకృష్ణ, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

# ఫార్మా కంపెనీల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని

తెలంగాణ ఫార్మా వ్యతిరేక పోరాట సమితి హెచ్చరిక



మాట్లాడుతున్న యాకం యాదయ్య

**సైఫాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో గ్రామాలు, తండాలలో ఫార్మా కంపెనీలు స్థాపించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఫార్మా వ్యతిరేక పోరాట సమితి డిమాండ్ చేసింది. లేనిపక్షంలో రైతుల పోరాటం, న్యాయ పోరాటం చేస్తామని సమితి హెచ్చరించింది. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట సమితి ప్రతినిధులు మాజీ స్పరంచ్ యాకం యాదయ్య, సురేష్, చాకలి శ్రీకాంత్ తదితరులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని దుద్యాల మండలంలో లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, ఆర్‌బి తండా, పులిచెర్ల కుంటతండా, ఈర్లపల్లి తండాలకు చెందిన 3వేల ఏకరాల పచ్చని పంటల భూమిలో రేవంత్‌రెడ్డి సోదరుడు, అల్లుడుకు సంబంధించిన బినామి పేర్లతో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు సంబంధించి వికరాబాద్ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్‌లను కూడా జారీ చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామాలు, తండాలలో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే పచ్చటి పోలాలు 1300 ఎకరాలు నాశనం అవుతాయని, కాలుష్యంతో గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పచ్చటి పొలాలపై ఆధారపడి దళిత, గిరిజన, బిసిలు వేలాది మంది రైతులు, కూలీలు తరతరాలుగా జీవనం పొందుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ఫార్మా కంపెనీలు తీసుకువచ్చి మాబ్రతుకులు నాశనం చేయవద్దని వారు సిఎంకు విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పేరిట పచ్చటి పోలాలను నాశనం చేస్తే సహించేదన్నారు. తమ గ్రామాలు, తండాల చుట్టుపక్కల వేలఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, వాటిలో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇక్కడ అభివృద్ధి చేయాలనుకుంటే ఐటి కంపెనీలు, వ్యవసాయాభివృద్ధికి స్కిల్ డెవలప్‌మెంట్ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, మండలాధికారులకు వినతి పత్రాలను సమర్పించడం జరిగిందన్నారు. తమ విజ్ఞప్తిని కాదని ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తే రైతులతో కలిసి న్యాయ పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో రైతులు బిల్యా నాయక్, కమిలిబాయి, శాంతిబాయి పాల్గొన్నారు.



ప్రధాన మంత్రి పంపిన లేఖను చూపిస్తున్న పండితులు సుదర్శనాచారి

## వాస్తు, జ్యోతిష్య పండితుడు సుదర్శనాచారికి ప్రధాన మంత్రి మోది కృతజ్ఞతలు

**నాచారం, ఆగస్టు 25 ప్రభాతవార్త:** మల్లాపూర్‌కు చెందిన ప్రముఖ వాస్తు, జ్యోతిష్య శాస్త్ర పండితులు, సామాజిక కార్యకర్త సుదర్శనాచారికి ప్రధాన మంత్రి నరేంద్రమోది నుంచి కృతజ్ఞతలు, అభినందనలు లభించాయి. ఈ మేరకు ఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఆయనకు రిజిస్టర్ పోస్టుకార్డు ద్వార వచ్చిన లేఖను అందుకుకొని ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల ముందు చేవూరి సుదర్శనాచారి 2024 మే 8న ప్రధాన మంత్రికి ఒక ఉత్తరం రాశారు. త్వరలో జరిగే ఎన్నికల్లో 300 ఎంపీ సీట్లు గెలుచుకొని ముచ్చటగా మూడో సారి మోది ప్రధాన మంత్రి కాబోతున్నట్లు ఇదే తన జ్యోతిష్యం అంటూ ఉత్తరం రాశారు. ఈ ఉత్తరానికి జవాబుగా ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి సుదర్శన్‌కు ప్రత్యుత్తరం అందింది. మీలాంటి వాళ్ల ఆశీస్సుల వల్లనే తాను మూడోసారి ప్రధానిని కాగలిగానని పేర్కొంటూ కృతజ్ఞతల చెబుతూ ఇలాంటి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రధాని ఉత్తరంలో రాశారు. అదేవిధంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి సీఎం అవుతారని, ఏపీలో చంద్రబాబునాయుడు, మల్కాజిగిరి ఎంపీగా ఇటల రాజేందర్ గెలువబోతున్నట్లు వారికి గతంలో ఉత్తరాలు రాసినట్లు చెప్పారు. తాను చెప్పిన విధంగానే వారు సీఎంలుగా, ఎంపీగా ఇటల గెలుపొందారని ఆనందం వ్యక్త చేశారు.

## ఆధునిక గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నాం

### - బండ్లగూడ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

**నార్సింగి, ఆగస్టు 25 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో ఆధునిక గ్రంథాలయ భవనంను నిర్మిస్తున్నామని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హైదర్షాకోట్‌లోని ప్రభుత్వ పాఠశాల ముందు 250.గజాల స్థలంలో గ్రంథాలయ భవనంను నిర్మించేందుకు జేసీబీతో చదును చేయించారు. ఈ పనులను దగ్గరుండి రాజేందర్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్షాకోట్‌లో వేగంగా జనాభా పెరిగిపోయిందని, కాలనీలు విస్తరించాయన్నారు. 90.శాతం వరకు చదువుకున్న వారే ఉంటున్నారని, వీరికి స్థానికంగా, రాష్ట్రంలో, దేశంలో, విదేశాలలో జరిగే సంఘటనలు తెలుసుకునేలా గ్రంథాలయంను నిర్మించబోతున్నామన్నారు. 250.గజాల స్థలంలో జి+1 భవనంను రూ.50.లక్షలతో నిర్మిస్తున్నామని వివరించారు. ఈ గ్రంథాలయం కాంపిటేషన్ పరీక్షలు రాసే విద్యార్థులకు, వృద్దులకు, నిరుద్యోగ యువకులకు ఎంతో ఉపయుక్తంగా మారుతుందన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, ఈ గ్రంథాలయాలలో లభించే పుస్తకాలు చదువుకొని ఐఏఎస్, ఐపీఎస్‌లు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, రాష్ట్రపతులు కూడా అయిన వారున్నారన్నారు. ఇంత మేలు చేసే గ్రంథాలయంను నిర్మించేందుకు శ్రీకారం చుట్టామని, త్వరలోనే పనులు పూర్తి చేసి, పాఠకులకు అందుబాటులోకి తీసుకు వచ్చేలా కృషి చేస్తామని పూలపల్లి రాజేందర్‌రెడ్డి వివరించారు. ఈ విషయం తెలుసుకున్న పాఠకులు, విద్యార్థులు సంతోషంను వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత టింకురెడ్డి, మాజీ వార్డు సభ్యులు రవికాంత్‌రెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

## హైడ్రా చర్యలను తప్పుపట్టడం సమంజసం కాదు

**సైఫాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కొంత మంది నేతలు చెరువుల అక్రమణదారులకు వత్తాసు పలుకుతూ హైడ్రా చర్యలనున తప్పుపట్టడం సమంజసం కాదని, అవసరమైతే హైడ్రాకు మరింతగా చట్టబద్ద హక్కులు దక్కేలా కృషి చేయాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డవలప్‌మెంట్ కౌన్సిల్ రాజకీయ నేతలకు విజ్ఞప్తి చేసింది. దశాబ్దాలుగా రాష్ట్రంలో వేల చెరువులు అన్యాక్రాంతం, అక్రమణలు జరిగి హైదరాబాద్ నగరంలో చినుకు పడితే వరద బీభత్సాలు జరుగుతున్న వైనం నాయకులు మరిచిపోవడం హాస్యాస్పదమని కౌన్సిల్ వ్యవసాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య, జాతీయ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, కన్వీనర్ ముదిగొండ త్యాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో వరద భయాన్ని నిలువరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రాను నిందించడం వారికి పర్యావరణపై అవగాహన లేదని చెప్పడానికి నిదర్శనమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సమర్థవంతమైన ఐఎఎస్ అధికారి ఆవుల వెంకటరంగనాథ్‌ను హైడ్రాకు కమిషనర్‌గా నియమించి అక్రమణకు గురైన చెరువుల్లోని కట్టడాలను కూల్చివేయడం సమర్థనీయమని, అయితే కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం నిందలు వేయడం తగదన్నారు.





మాట్లాడుతున్న ఈటల రాజేందర్

## మోడీ సుపరిపాలనతోనే విజయం:ఈటెల

**ఎల్.బి.నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సుపరిపాలనతోనే మూడవసారి దేశంలో బిజెపి అధికారపగ్గాలు చేపట్టిందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సామారంగారెడ్డి అధ్యక్షతన ఆదివారం దిల్‌సుక్‌నగర్‌లోని బృందావన్ హోటల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం 2024 లోక్సభ ఎన్నికలలో మూడవసారి కూడా అధికార పగ్గాలను చేపట్టి రికార్డు సృష్టించింది అన్నారు. రాష్ట్రంలోనే బీజేపీకి అత్యధిక మెజారిటీ ఇచ్చిన జిల్లా రంగారెడ్డి అర్బన్ జిల్లా అని జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డిని, కార్యకర్తలను అభినందించారు. సెప్టెంబర్ 1 నుండి ప్రారంభం అయ్యే సభత్వ నమోదు కార్యక్రమంలో పోలింగ్‌బూత్ వారీగా 90శాతం సభ్యత్వ నమోదు చేయడమే జిల్లా ఎజెండా అన్నారు. సభ్యత్వ నమోదు చేయించే ప్రక్రియ కోసం ఎల్ఈడి స్క్రీన్‌పై సామ రంగారెడ్డి పవరపాయింట్ ప్రెసెంటేషన్ చేశారు. బిజెపి పాలనను ప్రజలకు తెలియజేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాతీయ దళితమోర్చా కార్యదర్శి ఎస్.కుమార్, కార్పొరేటర్లు పవన్‌కుమార్, వంగా మధుసూదన్‌రెడ్డి, బద్ధం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగ నరసింహగుప్తా, కొప్పుల నరసింహారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ మన్‌కీ బాత్‌లో తెలుగుభాషా ప్రస్తావన హర్షదాయకం

**హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 25 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోదీ ఆదివారం ప్రసారమైన మన్‌కీ బాత్‌లో తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగువారికి శుభాకాంక్షలు తెలియజేయడంపట్ల తెలంగాణ సారస్వత పరిషత్తు హర్షం వ్యక్తం చేసింది. ప్రపంచంలోని తెలుగువారందరికీ ఇదొక గొప్ప గౌరవమని పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్యలు పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ సంఖ్యాకులు మాట్లాడే రెండవ అతిపెద్ద భాష తెలుగు అయినప్పటికీ జాతీయస్థాయిలో తెలుగువారు ఇంతకుముందు ప్రధానమంత్రులుగా, రాష్ట్రపతులుగా పనిచేసినప్పటికీ తెలుగుకు రావాల్సినంత గుర్తింపులేదని వాపోయారు. విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధిపొందిన ప్రధాని మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా తెలుగుభాషా దినోత్సవాన్ని తెలుగుభాషలోనే గుర్తుచేయడం అత్యంత సంతోషదాయకమని అన్నారు. దీన్ని ప్రేరణగా తీసుకొని ఇకముందైనా ఉభయ తెలుగురాష్ట్రాలు తెలుగుభాషను ఇతోధికంగా ప్రోత్సహించాలని, తెలుగువారు ఎక్కడున్నా మాతృభాషను, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించి తమ పిల్లలు కూడా ఆమార్గంలో పయనించేలా కృషిచేయాలని శివారెడ్డి, చెన్నయ్యలు కోరారు.

## తెలుగుజాతి కీర్తిని జాతీయస్థాయిలో నిలిచిన మహనీయుడు పింగళి వెంకయ్య

**చిక్కడపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య అని తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య యాదిలో కార్యక్రమం ఆదివారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావుల మధుర స్మృతుల కార్యక్రమం గానసభలో అధ్యక్షుడు కళావిఎస్, జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనాచారి మాట్లాడారు. జాతీయోద్యమంలోనేకాకుండా విద్య, శాస్త్రీయ రంగాల్లో దేశానికి సేవలందించిన మహనీయుడు పింగళి వెంకయ్య అని అన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి తెలుగుగడ్డపై జన్మించడం తెలుగుజాతి పుణ్యఫలమన్నారు. రెపరెపలాడే మువ్వన్నెల జెండా ఉన్నంతసేపు గుర్తుంచుకోవాల్సిన మహనీయుడు పింగళి వెంకయ్య అని, వందేమాతరం ఉద్యమం, హోంరూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఉద్యమకారుడు అని అన్నారు. కార్యక్రమంలో గో సంరక్షకులు గోపాలకృష్ణ, ప్రముఖ నిర్మాత, దర్శకులు తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సంఘసేవకులు పిఎస్ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.



పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న సిరికొండ మధుసూదనాచారి, చిత్రంలో కళావిఎస్ జనార్ధనమూర్తి

# డాక్టర్లు కనిపించే దేవుళ్లు : బండ ప్రకాష్

**రవీంద్రభారతి, ఆగస్టు 25 ప్రభాతవార్త :** సమాజంలో వైద్యులకు, వైద్యరంగానికి ఎంతో ప్రాముఖ్యత, విశిష్టత ఉన్నదని, మానవసేవే మాధవ సేవ అనే భావంతో ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్లు కనిపించే దేవుళ్లని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. సమాజంలో ప్రజాసేవా ద్వారానే ఈ పురస్కారం వచ్చింది కనుక డాక్టర్లు తోడ్పాటును అందిస్తూ మున్ముందు మరింత సేవాభావం కనబరచాలని సూచించారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ సమాజసేవలో విశ్వవ్యాప్తంగా ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్న మదర్ థెరిస్సా జయంతికి అదేకోవలో సేవలందిస్తున్న డాక్టర్లకు సేవారత్న పురస్కారాలతో సన్మానించి ప్రోత్సహించడం హర్షదాయక మని పురస్కార గ్రహీతలైన డాక్టర్లను, నిర్వాహకుడు మల్లికార్జునరావును అభినందించారు. భారత రత్న మదర్ థెరిస్సా 114వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మదర్ ఫౌండేషన్, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.మల్లికార్జునరావు నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ సభాధ్యక్షతన జరిగిన సేవారత్న అవార్డులు 2024 కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన తెలంగాణ శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండప్రకాష్, తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావులు విశిష్ట అతిథులు ఎర్ర లచ్చన్న, కంజర్ల ఈశ్వర్, డా. టి. ఆనందమూర్తి, విశ్వేశ్వరశర్మ, సంస్థ కార్యనిర్వహణ కార్యదర్శి రాఘవ, సాయినాథ్ తదితరులతో కలిసి వైద్యరంగంలోని వివిధవిభాగాల్లో విశేష సేవలం దిస్తున్న ప్రముఖులు 21మందిని ఘనంగా సత్కరించి వారి సేవకు గుర్తింపు, ప్రోత్సాహకంగా సేవారత్న అవార్డులను ప్రదానంచేసి శుభాభినందనలు తెలిపారు.



సేవారత్న పురస్కారగ్రహీతలతో బండప్రకాష్, వకుళాభరణం, దైవజ్ఞశర్మ, మల్లికార్జునరావు, రాఘవ



ఉమామహేశ్వర కాలనీ పర్యటిస్తున్న ఎంపీ ఈటెల రాజేందర్

## కొంపల్లిలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎంపి

**కొంపల్లి, ఆగస్ట్ 25, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపల్ పరిధిలో వరదల కారణంగా గురి అవుతున్న ఉమామహేశ్వర కాలనీతోపాటు పలు కాలనీలలో ఆదివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పర్యటిస్తూ, స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ వర్షంపడితే వరదలు వచ్చి ఉమామహేశ్వర కాలనీ ముంపుకు గురై చాలా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానిక ప్రజలు తెలపడంతో ఆయన వెంటనే ఉన్నాతిధికారులకు ఫోన్‌లో సంభాషించి అక్కడి సమస్యలపై నివేదిక పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈటెల రాజేందర్‌తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి, ఓబీసీ ప్రధాన కార్యదర్శి సతీష్ సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కులగణనకు ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న

# సంజయ్‌కుమార్ అరెస్టు





సంజయ్‌కుమార్‌ను ఆరెస్టు చేస్తున్న పోలీసులు

**సైఫాబాద్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ అమలు చేయాలని, కులగణన ప్రక్రియను తక్షణమే ప్రారంభించి, బిసిలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హైదర్‌గూడలోని అజాద్ యూత్ ఫెడరేషన్ కార్యాలయంలో ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్‌ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ దీక్షా శిభిరాన్ని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ప్రారంభించారు. సంజయ్ కుమార్ ఆమరణ నిరాహారదీక్షకు వివిధ సంఘాల నాయకులు నల్ల సూర్యప్రకాష్, బత్తుల సిద్ధేశ్వర్లు, కె.నరహరి, సి.హెచ్.కుమార్‌ఖడ్గేరజక, కె.వనజ, దాసోజు లలిత తదితరులు సంఘీభావం తెలిపి, దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కులగణన చేపడతామని హామీ ఇచ్చిందని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిందని, ఇంతవరకు ప్రక్రియ ప్రారంభించలేదని, మరొక ప్రక్క ఎన్నికలకు ఎన్నికల కమిషనర్ సమాయత్తం అవుతున్నారని ఆయన ఆరోపించారు. మంత్రి పదవులు, ఛైర్మన్ పదవులు ఇవ్వడానికి రాత్రికి రాత్రే నిర్ణయాలు తీసుకుటున్న ప్రభుత్వం కులగణన చేపట్టడానికి ఎందుకు జాప్యం చేస్తున్నదని ప్రశ్నించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కులగణన విషయంలో స్పష్టతో ఉన్నారని, సిఎం రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ, బిసిలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కులగణన చేపట్టేంతవరకు ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## అద్భుతమైన కళారూపాలకు పుట్టినిల్లు తెలంగాణ

### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

**చిక్కడపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:** అద్భుతమైన కళారూపాలకు పుట్టినిల్లు తెలంగాణ అని తెలంగాణ శాసనసభ తొలిస్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో పినాకినీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, తెలంగాణ కళల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ జానపద దినోత్సవం సందర్భంగా జానపద కళాకారులచే నృత్యప్రదర్శనలు, ప్రముఖులకు 'ఐకాన్ అవార్డు'ల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత మురళీమోహన్ రాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనచారి అవార్డులను ప్రదానం చేసి ప్రసంగించారు. ఐకాన్ అవార్డు గ్రహీతలు నర్ల సురేశ్, డాక్టర్ నల్లతీగ శ్రీనివాసాచార్యులు, డాక్టర్ పిట్ల అంజయ్య, మేడిశెట్టి వెంకటేశ్వర్లులను సత్కరించారు. 'కళ కళకోసం కాదు-సమాజహితం కోసం' అంశంపై కవిసమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో కుసుమ ధర్మన్న పీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ రాధా కుసుమ, తెలంగాణ కళల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పేరాల శేఖరరావు, ప్రధాన కార్యదర్శి అందె శ్రీధర్‌రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్ వేణగోపాలశర్మ, తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాలను ప్రదానం చేస్తున్న సిరికొండ మధుసూదనాచారి

## టిప్పర్‌లారీ, కళాశాల బస్సు మధ్య ఇరుక్కుని టిప్పర్ డ్రైవర్ మృతి

**హయత్‌నగర్, ఆగస్టు 25 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు టిప్పర్‌లారీ, కళాశాల బస్సుకు మధ్యలో ఇరుక్కుపోయి టిప్పర్ డ్రైవర్ మృతిచెందిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... పెద్దఅంబర్‌పేటకు చెందిన శెట్టిరాజేష్(38)టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 24 అర్ధరాత్రి దాటిన తరువాత సుమారు 2 గంటలకు అతను తన టిప్పర్ లారీ(టిఎస్30టి 5333)ను పెద్దఅంబర్‌పేట సమీపంలోని గజ్జిస్వామి పార్కింగ్ యార్డులో పార్కింగ్ చేయడానికి వెళ్లాడు. పార్కింగ్ యార్డు గేటు మూసి ఉండడంతో దానికి తీసేందుకు అతను టిప్పర్‌ను గేటు ముందు నిలిపి గేటు వద్దకు వెళ్లాడు. టిప్పర్ హ్యాండ్‌బ్రేక్ వేయడం మర్చిపోవడంతో అది ముందుకు కదలింది. దానికి ఆపేందుకు అతను యత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఈక్రమంలో యార్డులో పార్కింగ్ చేసిఉన్న కళాశాల బస్సుకు టిప్పర్ లారీకి మధ్యలో అతను ఇరికిపోయి తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి పంపించి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**పేట్ బషీరాబాద్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని ఓ వ్యక్తిని ఈ నెల 14వ తేదీన గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హిందూబాల పెట్రోల్ పంపు ముందు ఓ గుర్తు తెలియని వ్యక్తి సుమారు 45 సంవత్సరాలు నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఆగస్టు 14వ తేదీ రాత్రి 8 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి 100కు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలు పాలైన ఆ వ్యక్తిని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

